## ఘనంగా మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలోబెస్త, తెలుగు, గంగపుత్ర,నిర్వహించిన ఉచిత వివాహ పరిచయ వేదిక




నంద్యాల, శివసూర్య, జూలై 26: నంద్యాలలో మత్స్యకార సంక్షేమ సమితి (మీూ) ఆధ్వర్యంలోబెస్త, తెలుగు, గంగపుత్ర,నిర్వహించిన ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా చాలా మంది అభ్యర్థులు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాయిలు, అమ్మాయిల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల వివాహాల కోసం వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 కుటుంబాలు పాల్గొని, పరిచయాలను చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వేదిక ముఖ్య పాత్ర పోషించింది.ఈ కార్యక్రమానికి మీూ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు ఇతర కమిటీ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే నగర ప్రముఖులు, కర్నూల్ మరియు నంద్యాల ప్రాంతాల నుండి వచ్చిన సంఘ సభ్యులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు ఈ వేదిక ద్వారా సమాజానికి మంచి సేవ జరుగుతోందని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.చివరగా మీూ నంద్యాల జిల్లా అధ్యక్షులు : పత్తికొండ బాలాజీ కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మిగనూరులో ఘనంగా శ్రీ ప్రాగడ కోటయ్య జయంతి వేడుకలు



ఎమ్మిగనూరు,శివసూర్య,జూలై 26: పట్టణ కేంద్రంలో మహనీయుడు, చేనేత ఉద్యమ నేత, సామాజిక సేవకుడు శ్రీ ప్రాగడ కోటయ్య జయంతి వేడుకలను జనసేన పార్టీ నాయకులు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నవీన్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, శ్రీ ప్రాగడ కోటయ్య చేనేత కార్మికుల సంక్షేమం, పద్మశాలి సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పద్మశాలి సంఘ సభ్యులు, అభిమానులు పాల్గొని శ్రీ ప్రాగడ కోటయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

## ధార్మిక కార్యాలకు అండగా ఉంటాం: జనార్ధన్ రెడ్డి, సోమిరెడ్డి



మంత్రాలయం, శివసూర్య,జూలై 26:మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయ నిర్మాణానికి రూ. 50,100 విరాళం అందిందని గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు తెలిపారు.మంత్రాలయానికి చెందిన వీరారెడ్డి కుమారులు వైసిపి మండల నాయకులు జనార్దన్ రెడ్డి, సోమిరెడ్డి ఆదివారం మంత్రాలయం ఓ ప్రైవేటు అతిథి గృహంలో ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ధార్మిక కార్యక్రమాలకు మేము ఎప్పుడూ తోడుగా ఉంటాం. వాల్మీకి సోదరుల అభివృద్ధికి కృషి చేస్తాం. రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వాల్మీకి సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని అన్నారు.ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన దాతలకు గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రాలయంలో భక్తులకు యాచకుల బెడద: అధికారులు స్పందించాలి



మంత్రాలయం, శివసూర్య, జూలై 26:శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు యాచకుల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుచి శుభ్రతతో, భక్తి శ్రద్ధలతో దేవస్థానానికి వచ్చే భక్తులను యాచకులు వెంబడించి డబ్బులు ఇచ్చే వరకు వదలడం లేదు. కొందరు భక్తులను తాకుతూ, వేధిస్తుండటంతో మహిళలు, పిల్లలతో వచ్చే భక్తులు అష్టకష్టాలు పడుతున్నారు."మేము ఎంతో పవిత్రంగా దేవుడి దర్శనానికి వస్తాం. కానీ ఇక్కడ యాచకుల వేధింపులు భరించలేకపోతున్నాం. దర్శనం చేసుకునే మూడ్ కూడా పాడైపోతుంది" అని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.భక్తులు అధికారులు వెంటనే స్పందించి యాచకులను క్రమబద్ధీకరించాలని, దేవస్థానం ప్రాంతంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సెలవు రోజున మంత్రాలయంలో భక్తజన సంద్రం



మంత్రాలయం, శివసూర్య, జూలై 26:ఆదివారం సెలవు దినం కావడంతో శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో దేవస్థానం కిటకిటలాడింది.దూర ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అదనపు సిబ్బందిని, పోలీసులను మోహరించారు. క్యూ లైన్లను క్రమబద్ధీకరించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించారు. అన్నదానం, తాగునీటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలను కూడా అందుబాటులో ఉంచారు. భక్తులు స్వామి దర్శనం చేసుకుని పూజలు, సేవలు నిర్వహించారు. రోజంతా కొనసాగిన ఈ రద్దీతో దేవస్థానం ఆదాయం కూడా పెరిగినట్లు అధికారులు తెలిపారు.

## కూటమి రెండేళ్ల "సుపరిపాలన డోర్ టు డోర్ పై పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సు

-- డి టు డి క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలి

--నాయకులు ఇంటింటికీ చేరి కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలి



మెళియాపుట్టి, శివ సూర్య జులై 26: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి



కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే "సుపరిపాలన -- రెండేళ్ల పాలన" మై టిడిపి ద్వారా -- డోర్ టు డోర్ కార్యక్రమంపై పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఆదివారం పాతపట్నం టిడిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...., కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరి ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పాల్గొని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించడంతో పాటు, ప్రతి ఇంటి వివరాలను మై టిడిపి యాప్‌లో నిర్దేశిత విధానంలో సక్రమంగా అప్లోడ్ చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు డెంకాడ రామకృష్ణ , రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు,మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం బీ ఏ లో గోల్డ్ మెడల్ సాధించిన మాడుగుల రోషిణి




మెళియాపుట్టి, శివ సూర్య, జులై 26: మెళియాపుట్టి మండల కేంద్రంలోని భాగ్యనగర్ వీధికి చెందిన మాడుగుల భానుజీరావు, విశాల దంపతుల కుమార్తె మాడుగుల రోషిణి ఎం బి ఏ లో గోల్డ్ మెడల్ సాధించారు. వివరాలకు వెళితే... హైదరాబాద్ లో మల్లారెడ్డి డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎంబీఏ (ఫైనాన్స్) 2023-2025 విద్యా సంవత్సరానికి యూనివర్సిటీ టాఫర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. రోషిణి ఈ ఘనత సాధించడంపై తల్లిదండ్రులతో సహా గ్రామస్థులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆమె విజయం గ్రామానికే కాదు మెళియాపుట్టి మండల ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు.

## అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమావేశంలో పాల్గొన్న

ఎమ్మెల్యే ఎంజీఆర్

-- ఆగస్టు 1 వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

--- ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం మైలురాయి

---సమీక్ష సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య జులై 26: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఆదివారం భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర



హోంశాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో సహచర ఎమ్మెల్యేలు తో పాటు పాల్గొని ఆగస్టు 1వ తేదీన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా రవాణా, త్రాగునీరు, భోజనం, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడం ద్వారా పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరిగి ఉత్తరాంధ్ర తో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా నిలవనుందని సమావేశంలో పేర్కొన్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 26: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ( ఏ పి ఓ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి 10వ తరగతి (ఎస్ ఎస్ సి), ఇంటర్మీడియట్ కోర్సుల అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు, సాధారణ విద్యా విధానంలో చదువును కొనసాగించలేని విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమీప ఏ పి ఓ ఎస్ ఎస్ స్టడీ సెంటర్ లో లేదా సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు తమ విద్యను కొనసాగించి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు అర్హత పొందవచ్చని తెలిపారు .అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం మండల విద్యాశాఖ కార్యాలయం లేదా సమీప స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు.ఈ సందర్భంగా మెళియాపుట్టి మండల విద్యాశాఖ అధికారులు సవర దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభరావు మాట్లాడుతూ..., అర్హులైన విద్యార్థులు అధిక సంఖ్యలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## అర్చక సంఘం సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య జులై 26 . జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మేకల సోంపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ అర్చక సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి సభ్యుల సంఖ్యను పెంచుకోవడం, అర్చకులకు ఐడి కార్డుల జారీ, ఆరోగ్య పథకాల అమలు, ఇంటి నిర్మాణ ప్రభుత్వపథకాల సాధన వంటి అనేక అంశాలపై చర్చించారు.అదేవిధంగా రైతులందరి సంక్షేమం, సకాలంలో వర్షాలు కురవాలని కోరుతూ జిల్లాలోని ఆలయాల్లో వరుణ యాగాలు నిర్వహించాలని తీర్మానించారు. రాబోయే సమావేశం జోగులాంబ గద్వాల జిల్లాలో ఏర్పాటు చేయాలని జోషి శర్మకు బాధ్యత గా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అర్చకుల హక్కుల సాధన, సంఘ పటిష్టత, ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలను సంఘ ఐకమత్యంతో సాధించుకోవాలని చక్రవర్తి చార్యులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జీలు నరేష్ జోషి, విజయ్ భాస్కర్ భద్రయ్య, శేఖరయ్య, ఆంజనేయులు,వెంకటస్వామి నాగరాజు తిమ్మప్ప గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణ హనుమాన్ చాలీసా



జోగులాంబ, శివసూర్య జూన్ 26. గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాలు



గద్వాల, శివసూర్య జులై 26. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రతి గ్రామంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి 70వ తిరునక్షత్ర మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. శ్రీరామ హృదయం అనే కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల అందరితో కలిసి కలుష పూజ నిర్వహించడంఈ మహోత్సవాల సందర్భంగా కలశపూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే "లోకాః సమస్తాః సుఖినో భవంతు" అనే మహోన్నత సంకల్పంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరుణ యాగాలు నిర్వహించడంతో పాటు సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ విషయాన్ని వికాస తరంగిణి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి మరియు ధూప దీప నైవేద్య అర్చక సంఘం (డి.డి.ఎన్.ఎస్.) రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## గుర్రాల బండి భద్రయ్య దంపతులను సత్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య జులై 26. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలానికి చెందిన అర్చకులు, ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రాల బండి భద్రయ్య దంపతులను రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, జిల్లాలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు భద్రయ్య చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.గురువుల ఊరేగింపులు, రథోత్సవాల నిర్వహణలో ఆయన సమయాన్ని వెచ్చిస్తూ విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.అలాగే ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర స్థాయిలో మరింత కీలకమైన బాధ్యతలు చేపట్టి అర్చకుల సంక్షేమం, ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గుర్రాల బండి భద్రయ్య దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

